ప్రజాశక్తి
ఆదివారం 21 సెప్టెంబర్ 2025 5
శ్రీ సత్యసాయి





తోలుబొమ్మల కళాకారుడు దళవాయి చలపతిని అభినందిస్తున్న కలెక్టర్

తోలుబొమ్మల కళాకారుల ప్రతిభ అద్భుతం

కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ -కళాకారుడు దళవాయి చలపతికి అభినందన

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

ధర్మవరం మండలం నిమ్మలకుంట గ్రామానికి చెందిన తోలుబొమ్మల కళాకారుడు, జాతీయ అవార్డు గ్రహీత దళవాయి చలపతి ప్రతిభ అద్భుతమని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ కొనియాడారు. తొలుబొమ్మల కళాకారులను కలుసుకునే నిమిత్తం శనివారం ఆయన ఆర్డీవో మహేష్‌తో కలిసి నిమ్మలకుంట గ్రామానికి వెళ్లారు. కళాకారుడు దళవాయి చలపతి స్వగృహానికి వెళ్లి ఆయనతో మాట్లాడారు. తోలుబొమ్మలాట కళాకారుడిగా చేసిన సేవలను స్వయంగా తెలుసుకుని అభినందించారు. ఆయన చేసిన తోలుబొమ్మల చిత్రాలను చూసి ఆశ్చర్యానికి గురయ్యారు. ఇటువంటి ప్రతిభా కలిగిన దళవాయి చలపతి ధర్మవరం ప్రాంతంలో ఉండడం అభినందనీయం అన్నారు. రాష్ట్ర, జిల్లా, జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డులను పొంది జిల్లాకు మంచి గుర్తింపు తేవడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. తొలుబొమ్మ కళారంగం అభివృద్ధి, దానిపై ఆధారపడి జీవిస్తున్న వారి ఉపాధిని మరింత మెరుగుపరిచేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలియజేశారు. అనంతరం ఆయన గ్రామంలో ఎండోమెంట్ పొలాన్ని పరిశీలించారు. వర్షపు నీరును నిల్వ చేస్తూ 12 సంవత్సరాలుగా 20 ఎకరాలలో చింత చెట్లు పెంపకం చేపట్టడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఎస్‌డిటి ఈశ్వరయ్య పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడుదాం..

ప్రజలందరూ పర్యావరణాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ సూచించారు. శనివారం ధర్మవరం పట్టణంలోని బెంగళూరు రహదారి వైఎస్ కాలనీ రహదారి ఆర్డీవో మహేష్, ఇన్‌ఛార్జి మున్సిపల్ కమిషనర్ సాయికృష్ణతో కలసి మొక్కలను నాటారు. ఎక్కడైనా అనుమతులు లేకుండా చెట్లను నరికితే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో టిపిఆర్ఒ విజయభాస్కర్, టిపిఒ అలివేలమ్మ, మున్సిపల్ డీఈ వీరేష్, అటవీ శాఖ అధికారులు మల్లికార్జున, ఆక్కులప్ప, పుల్లప్ప, గిరీష్, సిఎస్‌డిటి ఈశ్వరయ్య పాల్గొన్నారు.

నత్తనడకన పల్లె అభివృద్ధి..!

పంచాయతీరాజ్ పరిధిలో సాగని పనులు



ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు నత్తనడకన నడుస్తున్నాయి. ప్రధానంగా పంచాయతీరాజ్ శాఖ పరిధిలో జరుగుతున్న పనులు ఈ ఏడాది నామమాత్రంగానే సాగుతున్నాయి. డిజిటల్ లైబ్రరీలు, బల్క్ కూలింగ్ యూనిట్ల పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారాయి.

అనంతపురం జిల్లాలో

అనంతపురం జిల్లాలో మొత్తం 3556 పనులు నడుస్తున్నాయి. వీటి విలువ రూ.871.52 కోట్లు .ఇందులో అంతకుమునుపు పనులు స్పిల్ ఓవర్ కింద 3538 పనులు రాగా ఈ ఏడాది 18 పనులు కొత్తగా చేపట్టారు. ఇందులో చూసినప్పుడు ఇప్పటి వరకు 2795 పనులు పూర్తయ్యాయి. 394 పనులు పురోగతిలోనున్నాయి. ఇంకా 367 పనులు ఆరంభానికే నోచుకోలేదు. పనులు ఇప్పటికీ ప్రారంభం కాకుండా ఉన్న వాటిల్లో ఎక్కువ శాతం డిజిటల్ లైబ్రరీలు, బల్క్ కూలింగ్ యూనిట్లు ఉన్నాయి. 186 డిజిటల్ లైబ్రరీలు నిర్మాణం చేపట్టాల్సి ఉండగా కేవలం ఒక్కటి మాత్రమే పూర్తయింది. ఎనిమిది పురోగతిలోనున్నాయి. తక్కిన 177 పనులు ప్రారంభమవలేదు. 127 బల్క్ కూలింగు యూనిట్లు నిర్మాణం చేపట్టాల్సి ఉండగా ఐదు పూర్తయ్యాయి. 15 పురోగతిలోనున్నాయి. 107 ప్రారంభానికే నోచుకోలేదు. 2024లో మంజూరైన సిసి రోడ్ల పనులు 14 ప్రారంభమవలేదు. ఎఎంసి రోడ్ల నిర్వహణ 27 ప్రారంభం కాలేదు. మొత్తంగా రూ.479.03 కోట్ల పనులు జరిగాయి. ఇందులో రూ.65.73 కోట్లు బకాయిలున్నాయి.

సత్యసాయి జిల్లాలో మరింత అధికం

సత్యసాయి జిల్లాలో పనుల పురోగతి మరింత తక్కువగా ఉంది. మొత్తం 3489 పనులు మంజూరయ్యాయి. రూ.734.74 కోట్ల విలువైన పనులు మంజూరై ఉన్నాయి. ఇందులో 2334 పనులు పూర్తవగా 985 పురోగతిలోనున్నాయి. 170 పనులు ఇంకా ప్రారంభమవలేదు. ఈ ఏడాది మొత్తంగా చూస్తే సిసి రహదారుల పనులు, బిటి రోడ్ల పనులు కలిపి రూ.29.56 కోట్ల పురోగతి మాత్రమే ఉంది. ఇంకా ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయి. మొత్తం ఇప్పటి వరకు రూ.392.98 కోట్ల విలువైన పనులు జరిగాయి. ఇక్కడ రూ.117.44 కోట్లు బకాయిలున్నాయి. ఇక్కడ కూడా డిజిల్ లైబ్రరీలు 161 మంజూరయితే 127 పనులే ప్రారంభమవలేదు. ఎఎంసి రోడ్ల నిర్వహణ పనులు కూడా ప్రారంభానికి నోచుకోని వాటిల్లో అత్యధికంగానున్నాయి. ఇప్పటికీ అనేక అనేక సచివాలయాల నిర్మాణాలు, రైతు భరోసా కేంద్రాల నిర్మాణాలు పురోగతిలోనే ఉన్నాయి. సకాలంలో బిల్లులు వస్తాయో లేదోనని కాంట్రాక్టర్లు పనులు చేయడానికి ఆసక్తి చూపడం లేదు. దీంతో అన్ని పనులు నత్తనడకన నడుస్తున్నాయి.

రణభేరిని జయప్రదం చేద్దాం : యుటిఎఫ్



గాండ్లపెంటలో రణభేరి పోస్టర్లు విడుదల చేస్తున్న యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి-కదిరి టౌన్

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీన గుంటూరులో జరిగే రణభేరి భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని యూటిఎఫ్ నాయకులు పిలుపునిచ్చారు. రణభేరి గోడపత్రికలను కుమ్మరవాండ్లపల్లి ఉన్నత పాఠశాల ఆవరణ, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, మునిసిపల్ ఉన్నత పాఠశాల వీవర్స్ కాలనీ, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో యుటిఎఫ్ జిల్లా కోశాధికారి డి.శ్రీనివాసులు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మధుసూదన్, రెడ్డి రాజేష్, నాగరాజు ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకునేందుకు రణభేరి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టుగా చెప్పారు. రాష్ట్రస్థాయి రణభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు సుధాకర్, భార్గవ్, షమీం, అనిత, మానస, అరుణ అనిల్, జబిఉల్లా, నాగేంద్ర, పవన్, అల్లాబకష్, ప్రత్యూష, సమీరా, ఇర్ఫాన్ కౌసర్ పాల్గొన్నారు.

అమడగూరు : ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 25న గుంటూరులో జరిగే రణభేరి ర్యాలీ, బహిరంగ సభను జయప్రదం చేయాలని యుటిఎఫ్ నాయకులు పిలుపునిచ్చారు. శనివారం నాడు బహిరంగ సభ గోడపత్రికలను మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో విడుదల చేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వైవి.సుబ్బారెడ్డి, మండల అధ్యక్షుడు ఖాజాపీర్, ప్రధానోపాధ్యాయులు రమణారెడ్డి ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు రమేష్, ఉమాపతి, ఆజం, ఖాజా వలి, నిర్మల, కుమారి, సునీత, ప్రత్యూష, సూర్యనారాయణ రెడ్డి, లక్ష్మీపతి, వేమనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గాండ్లపెంట : ఈ నెల 25వ తేదీ గుంటూరులో చేపట్టనున్న 'రణభేరి' గోడపత్రికలను శనివారం గాండ్లపెంట, కటారుపల్లి, రెక్కమాను జడ్పీ హైస్కూళ్లలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి సి.తాహేర్‌అలీ, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు మల్లికార్జున ఆవిష్కరించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు పామిడి ముంతాజ్ అలీ, చిన్నప్పయ్య, నాగరాజునాయక్, రమణనాయక్, రాజశేఖర్, హరి, రామసుబ్బయ్య, మురాద్‌షా, వలి తదితరులు పాల్గొన్నారు.

30వ తేదీ వరకు టపాసుల విక్రయాల అనుమతులకు గడువు

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

అక్టోబర్ నెలలో వచ్చే దీపావళి పండగను పురస్కరించుకుని టపాసులు దుకాణాలు నిర్వహణ అనుమతులకు ముందస్తుగా దరఖాస్తు చేసుకోవాలని ఇన్‌ఛార్జి డిఆర్ఒ సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. శనివారం కలెక్టరేట్ నుంచి ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. టపాసుల దుకాణాలకు దరఖాస్తు చేసుకునేవారు ఈనెల 30లోగా కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులకు దరఖాస్తులు అందజేయాలన్నారు. రెవెన్యూ, పోలీస్ శాఖల విచారణ అనంతరం అర్హతను బట్టి లైసెన్సులు మంజూరు చేస్తామన్నారు. దరఖాస్తు తో పాటు ఏదేని నివాస ధ్రువీకరణ పత్రం, 5 పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, 500 రూపాయల చలానాను ప్రభుత్వం కేటాయించిన వెబ్‌సైట్‌కు పంపాలన్నారు. లైసెన్సులు పొందిన వారు మాత్రమే టాపాసుల విక్రయించేందుకు అర్హులన్నారు. ఈ నెల 30 తర్వాత ఎటువంటి దరఖాస్తులనూ స్వీకరించమన్నారు.

యూరియా పంపిణీ

ప్రజాశక్తి బత్తలపల్లి

మండలంలోని మాల్యవంతం గ్రామంలో రైతులకు యూరియాను శనివారం పంపిణీ చేశారు. రైతుసేవా కేంద్రంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో ఏవో ఓబిరెడ్డి మాట్లాడుతూ రైతులు అవసరాల మేరకు యూరియా తీసుకువెళ్లాలన్నారు. మాల్యవంతం, ఈదుల ముష్టూరు, అప్పరాచెరువు రైతు సేవ కేంద్రాలకు ఒక్కొక్క రైతు సేవ కేంద్రంలో 7.3 మెట్రిక్ టన్నుల చొప్పున నిల్వ ఉందన్నారు. మొత్తం 21.9 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది గీతాంజలి, నాగజ్యోతి, టీడీపీ మండల కన్వీనర్ నారాయణరెడ్డి, రాము, రైతులు పాల్గొన్నారు.

బ్యుటీషియన్, కంప్యూటర్ ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం పట్టణంలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో బ్యూటీషియన్, కంప్యూటర్లలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు నైపుణ్యాభివద్ధి సంస్థ జిల్లా అధికారి బి.హరికష్ణ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీయువకులకు మూడు నెలల పాటు ఉచిత బ్యూటీషియన్, కంప్యూటర్ శిక్షణ ఇస్తామన్నారు. 18 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉన్న యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్‌తో పాటు ఉపాధి కల్పిస్తామని తెలిపారు. మరిన్ని వివరాలకు స్కిల్‌హాబ్ కోఆర్డినేటర్ కె.శివప్రసాద్ ఫొన్ 9676706976లో సంప్రదించాలన్నారు.

మొక్కలతో పర్యావరణ పరిరక్షణ

ప్రజాశక్తి-హిందూపురం

స్వచ్ఛత హీ సేవా 2025 వారోత్సవాలలో భాగంగా ప్రతి మూడవ శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్రా - స్వచ్ఛ - ఆంధ్రా కార్యక్రమంలో చిన్నగుడ్డం పల్లి కంపోస్ట్ యార్డ్‌లో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గ్రీన్ ఏపీ అనే నినాదంతో రెండు వేల మొక్కలు నాటేందుకు నిర్ణయించినట్లు మున్సిపల్ ఛైర్మన్ డిఈ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మొక్కలు నాటి, పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, కౌన్సిలర్లు సతీష్ కుమార్, నాగేంద్రమ్మ, టీడీపీ నాయకులు దుర్గా నవీన్, హరీష్ కుమార్, నజీర్, డి.ఈ.ఈ. లు లోకేష్, మదన్, ఏఈ. రాజేంద్ర, సానిటరీ ఇన్స్‌పెక్టర్‌లు శంకర్, నిజాముద్దీన్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు మోడల్ కాలనీలో వార్డు కౌన్సిలర్ అంజలి రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో సేవా పక్షోత్సవాలను నిర్వహించారు.



మొక్కలు నాటుతున్న ఛైర్మన్, అధికారులు

మధ్యాహ్నం 2గంటలైనా సచివాలయం మూతే..!

ప్రజాశక్తి బత్తలపల్లి

ప్రభుత్వ అధికారులు, సిబ్బంది సమయానికి కార్యాలయాల్లో ఉండి ప్రజలకు అందుబాటులో ఉండాలని ఉన్నతాధికారులు నిత్యం ఆదేశాలు జారీ చేస్తుంటారు. క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. మండలంలోని పలు సచివాలయాల్లో మధ్యాహ్నం వరకు తలుపులు తెరవని పరిస్థితి కన్పిస్తోంది. విఆర్ఒలు, సర్వేయర్లు సచివాలయాలకు వెళ్లడమే మానేశారు. బత్తలపల్లి గ్రామ సచివాలయం-2 శనివారం మధ్యాహ్నం 2 గంటల అయినా తలుపులు తెరవలేదు. కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చిన వారు అధికారుల కోసం ఎదురుచూసి నిరాశతో వెనుదిరిగారు. క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లే ఉద్యోగులు తప్పనిసరిగా మూమెంట్ రిజిస్టర్లో వివరాలు నమోదు చేసి వెళ్లాలి. ఏ పని మీద వెలుతున్నాం... ఎప్పుడు సచివాలయానికి తిరిగి వస్తాం.. అనే వివరాలు అందులో నమోదు చేయాల్సి ఉంటుంది. అయితే ఇవేవి బత్తలపల్లి-2 సచివాలయంలో అమలు కావడం లేదు. చాలా సచివాలయాల్లో ఇదే పరిస్థితి కన్పిస్తున్నా ఉన్నతాధికారులు ఈ విషయాన్ని చాలా తేలిగ్గా తీసుకుంటున్నట్లు కన్పిస్తోంది. ఈ విషయమై ఎంపీడీవో నరసింహనాయుడును వివరణ కోరేందుకు ప్రజాశక్తి ఆయన సెల్‌కు ఫోన్ చేయగా కాల్ స్వీకరించలేదు.



మధ్యాహ్నం 2 గంటలు అవుతున్నా మూసి వేసి ఉంచిన బత్తలపల్లి-2 సచివాలయం

ప్రాంతీయ పశువైద్యశాల ఏడీ శ్రీనివాసులు మాత్రం పోట్లమర్రి గ్రామంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసేందుకు అసిస్టెంట్ ఎనిమల్ హాజబెండరీతో వెళ్లినట్లు వివరణ ఇచ్చారు.

మార్గదర్శకులను గుర్తించండి : కలెక్టర్



కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి-4 బంగారు కుటుంబాల మార్గదర్శుల గుర్తింపు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం పట్టణంలోని సాయి ఆరామంలో జరిగిన స్వర్ణాంధ్ర 2047 అమలుపై గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందికి శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ పి-4 బంగారు కుటుంబాలు మార్గదర్శి కార్యక్రమం ఎంతో గొప్ప ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకారం చుట్టారన్నారు. సచివాలయ ఉద్యోగులు 45 రోజులలో బంగారు కుటుంబాల మార్గదర్శులను గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి అధికారులు సందీప్, రాజశేఖర్, సిపిఒ విజయ్ కుమార్, జిల్లా వార్డు గ్రామ సచివాలయాల సిబ్బంది, శిక్షకులు పాల్గొన్నారు.

పురానికి ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు రూ.2కోట్లు విడుదల

మున్సిపల్ ఛైర్మన్ డిఈ రమేష్ కుమార్

ప్రజాశక్తి-హిందూపురం

ఎమ్మెల్యే నందమూరి బాలకష్ణ కృషితో హిందూపురం మున్సిపాల్టీలోని దళిత వాడలను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని మున్సిపల్ ఛైర్మన్ డిఈ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య పేర్కొన్నారు. దళితవాడలో మౌలిక వసతుల సదుపాయం కోసం ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా రూ.2కోట్ల నిధులు మంజూరైనట్లు తెలిపారు. శనివారం మున్సిపల్ ఛైర్మన్ ఛాంబర్‌లో ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ దళిత కౌన్సిలర్లు, నాయకులతో సమావేశం అయ్యారు. మున్సిపాలిటీకి మంజూరైన ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దళితవాడలోనే అభివద్ధికి వినియోగించాలని దళిత కౌన్సిలర్‌లు సమావేశంలో పేర్కొన్నారు. మున్సిపల్ ఛైర్మన్ మాట్లాడుతూ ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో హిందూపురం మున్సిపాలిటీ వార్డులలో ఉన్న ఎస్సీ కాలనీల్లో మురికి కాలువలు, రహదారులు, వీధి దీపాల సమస్యలతో పాటు నీటి సమస్య పరిష్కారానికి కషి చేస్తామన్నారు. కమ్యూనిటీ హాల్ వంటి సమస్యల పరిష్కారానికి ఈ నిధులను ద్వారా అభివద్ధి చేస్తామన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల విడుదలకు కృషి చేసిన ఎమ్మెల్యే నందమూరి బాలకష్ణ, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణకు దళిత నాయకులు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు వెంకటేష్, కౌన్సిలర్లు నాగేంద్రమ్మ, సతీష్ కుమార్, నాయకులు జయసింహ, సుమో శీన, మోద శివ, సుబ్బయ్య, మహేష్, నాని పాల్గొన్నారు.




జీవో ప్రతులను చూపిస్తున్న ఛైర్మన్, తదితరులు

క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో మెలగాలి

ప్రజాశక్తి-హిందూపురం

క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో మెలగాలని మున్సిపల్ ఛైర్మన్ డిఈ రమేష్ కుమార్ సూచించారు. హిందూపురం క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హెచ్‌ఎన్‌కె పండిట్ స్మారకార్థం టాలెంట్ హంట్ అకాడమీ క్రికెట్ టోర్నమెంట్‌ను మున్సిపల్ ఛైర్మన్, డిఎస్‌పి వికె.మహేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూపురంలో క్రీడా అభిమానులకు క్రికెట్ వినోదాన్ని అందించే కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. మంచి క్రీడా వినోదాన్ని అందించి ప్రతిభావంతులైన క్రికెటర్లుగా తయారు కావాలని తెలిపారు. హెచ్‌ఎన్‌కె పండిట్ అధ్యక్షులుగా ఉండే సమయంలో హిందూపురంలో క్రికెట్ అభివద్ధికి ఎంతగానో కషి చేశారని, ఆయన పేరిట క్రికెటర్లు టోర్నమెంట్ నిర్వహించడం క్రీడలపై ఆసక్తిని తెలుస్తుందన్నారు. 12 జట్లు పాల్గొంటున్న ఈ టోర్నమెంట్ శని, ఆదివారాలు మాత్రమే మ్యాచ్‌లు నిర్వహించే పద్ధతిలో మూడు నెలల పాటు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హిందూపూర్ క్రికెట్ అసోసియేషన్ సభ్యులు లక్ష్మీనారాయణ, రవికాంత్, ఆనంద్ నజ్మల్, దీపక్, నగేష్, సన్నిపండిట్, పీడీ లోకనాథ్ వివిధ జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఛైర్మన్

రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం

సమాజాభివృద్ధి కోసం రోటరీ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమని మున్సిపల్ ఛైర్మన్ డిఈ.రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, డీఎస్పీ మహేష్ పేర్కొన్నారు. శనివారం రోటరీ క్లబ్ సౌజన్యంతో మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో సిమెంట్ బల్లలను ఏర్పాటు చేశారు. ఆయా బల్లలను ఛైర్మన్‌తో పాటు కమిషనర్, డీఎస్పీలు ప్రారంభించారు. బల్లల ఏర్పాటుకు రోటరీ క్లబ్ సభ్యులు నారాయణ, శివయ్య, రేపూరు అరుణ్ కుమార్, పోస్టల్ శ్రీనివాసులు, నంబూరి సుమంత్ ఆర్థిక సహకారం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కళ్యాణ్ కుమార్, కార్యదర్శి శ్రీధర్ గౌడ్, వరదరాజులు, రంగారావు, ఆదినారాయణ, తిమ్మారెడ్డి, రమేష్, గోపాలకష్ణ, రాయల్ గోపాల్, వెంకట్ రమణ, బద్రీనాథ్, ఆనంద్,విజయ్ కుమార్, గిరిధర్, శివ ప్రసాద్, విద్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు భావవ్యక్తీకరణ ముఖ్యం

హిందూపురం : ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు భావవ్యక్తీకరణ, భావ వికాసాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని సంతేబిదనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు డి.జాబేజ్‌కు షీరోస్ పుస్తకాన్ని అందజేశారు. ఈ పుస్తకం విద్యార్థుల్లో భావవ్యక్తీకరణ, భావ వికాసానికి దోహదం చేస్తుందని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో ఆయా వాటిని అభివృద్ధి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అనూరాధ, నరసింహమూర్తి, రాజశేఖర్ రెడ్డి, తాహెరా బేగం తదితరులు పాల్గొన్నారు.



హెచ్ఎంకు పుస్తకాన్ని అందిస్తున్న దృశ్యం

రహదారిపై వరినాట్లు

రాకపోకలకు అంతరాయం-స్పందించిన తహశీల్దార్



అధికారుల ఆధ్వర్యంలోజెసిబితో దారి ఏర్పాటు

ప్రజాశక్తి-పెనుకొండ

తన భూమిలో దారి వదిలేదేలేదు అంటూ ఓ రైతు ఏళ్లుగా వాహనదారులు, ప్రజలు, కార్మికులు తిరిగే దారిని దున్ని వరినాట్లు వేసిన ఘటన పెనుకొండ మండలం మునిమడుగు పంచాయతీ చిన్నపురెడ్డి పల్లిలో చోటు చేసుకుంది. మునిమడుగు రెవెన్యూ పొలం సర్వే నెంబర్ 577-3,579 లో అనంతటెక్ సంస్థ వేర్ హౌస్ నిర్మాణం చేసింది. వేర్ హౌస్ మధ్యలో చిన్నపురెడ్డి పల్లి నుంచి గుట్టూరుకు వెళ్లే ప్లాన్ దారి ఉంది. దీంతో భూమి కొనుగోలు చేసిన వారు వేర్ హౌస్ పక్కనే దారి వదిలారు. చిన్నపరెడ్డి పల్లి గ్రామానికి చెందిన తిప్పన్న నరేష్ అనే రైతులకు సర్వే నెంబర్ 579లో 0.41ఎకరాల భూమి ఉంది. వీరి భూమిలో దారి ఉందని శుక్రవారం సాయంత్రం ట్రాక్టర్ సహాయంతో దున్ని శనివారం ఉదయం వరి నాట్లు వేసేందుకు పూనుకున్నారు. ఈ విషయంపై చిన్నపరెడ్డిపల్లి గ్రామస్తులు కియా పోలీస్ స్టేషన్, తహశీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. తక్షణం స్పందించిన తహశీల్దార్ స్వాతి తన సిబ్బందితో వరి నాట్లు వేస్తున్న దారిలోకి వెళ్లారు. రైతులు వరి నాట్లు వేస్తున్న భూమిని సర్వే చేయించారు. రైతు భూమి మరోచోట ఉన్నట్లు గుర్తించారు. తక్షణం రోడ్డును వదిలివేయాలని అతనికి ఆదేశించారు. సోమవారం పూర్తిస్థాయిలో సర్వే చేసి హద్దులు గుర్తిస్తామని తహశీల్దార్ తెలిపారు. అనంతరం జెసిబి సహయంతో దారి పునర్‌నిర్మాణం చేపట్టారు. తెలుగుదేశం నాయకులు రాము తన సొంత నిధులతో రోడ్డుపై మట్టిని వేయించారు. యథావిధిగా రోడ్డులో వాహనదారులు, కార్మికులు రాకపోకలు సాగించారు. సమస్యపై తక్షణం స్పందించి పరిష్కరించిన తహశీల్దార్ స్వాతిని చిన్న పురెడ్డిపల్లి గ్రామస్తులు అభినందించారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

'సోలార్' మాయలో పడొద్దు

రైతులకు ఏపి రైతు సంఘం నాయకుల హితవు



రొద్దంలో 'చలో విజయవాడ' పోస్టర్ను ఆవిష్కరిస్తున్న ఏపి రైతు సంఘం నేతలు

ప్రజాశక్తి-రొద్దం

'సోలార్ కంపెనీల మాయలో పడకండి-భూములపై హక్కులు కోల్పోకండి' అని ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు హరి సూచించారు. ఏపి రైతు సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని చిన్నగువ్వలపల్లి, పెద్దగువ్వలపల్లి, రెడ్డిపల్లి, గోనిమేకలపల్లి గ్రామాలతో పాటు రొద్దం వారపు సంతలో కరపత్రాలు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ సోలార్ ప్లాంట్ల ఏర్పాటు పేరుతో మండలంలోని చిన్నగువ్వలపల్లి, పెద్దగువ్వలపల్లి, గోనిమేకలపల్లి, రెడ్డిపల్లి, దొడగట్ట, చిన్నమంతూరు, లక్ష్మసానిపల్లి, తిమ్మాపురం, చెరుకూరు, తదితర గ్రామాల్లో రైతులకు మాయ మాటలు చెప్పి, భయ భ్రాంతులకు గురి చేసి ఏజెంట్ల ద్వారా వేలాది ఎకరాల వ్యవసాయ భూములను సేకరించే పనిలో ఉన్నారని విమర్శించారు. తరతరాలుగా, వంశపారంపర్యంగా వస్తున్న భూములపై ఆధారపడి జీవనం సాగిస్తున్న చిన్న, సన్నకారు రైతులు ప్రభుత్వాలు, కార్పొరేట్ కంపెనీల మాయలో పడి భూములను అప్పగిస్తే జీవనోపాధి కోల్పోతారన్నారు. ప్రభుత్వాలు, యాజమాన్యాలు చెప్పినట్లు కంపెనీలు ఏర్పాటు చేయకపోతే ఎలాంటి ప్రయోజనాలు ఉండవని, ఆ పరిస్థితుల్లో రైతులకు వలసలే శరణ్యం అన్నారు. సోలార్ కంపెనీ కోసం రైతుల భూములు ఇవ్వదలచుకుంటే కౌలు రేటు పెంచాలి, కంపెనీల లాభాల్లో వాటా ఇవ్వాలి, గ్రామాభివృద్ధి కోసం నిధులు ఇవ్వాలి, కౌలు ఒప్పందం రద్దు చేసుకునే స్వేచ్ఛ రైతులకు ఉండాలి, రెండేళ్లకోసారి 20శాతం కౌలు పెంచాలి, అగ్రిమెంట్ కాల పరిమితి పదేళ్లు మించకూడదు, భూముల ఒరిజినల్ డాక్యుమెంట్స్ కాకుండా జిరాక్స్ కాపీలు మాత్రమే తీసుకోవాలి, ఎకరాకు ఏడాదికి రూ. 50వేలు తగ్గకుండా కౌలు ఇవ్వాలి, భూమి కొనుగోలు విధానంలో 2013 భూసేకరణ చట్టం అమలు చేయాలి, భూములు కొల్పేయే రైతులకు సోలార్ కంపెనీ నుంచి చట్టబద్ధ మైన రక్షణ కల్పించాలన్నారు. లేనిచో బలవంతపు భూసేకరణ ఆపాలని డిమాండ్ చేశారు. ఆయా అంశాలను రైతులకు వివరిస్తూ ఈ నెల 24వ తేదీ విజయవాడలో జరిగే మహాధర్నాలో రైతులు, వ్యవసాయ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏపి రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు పకృద్దీన్, రామాంజనేయులు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండా వెంకటేష్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

'చలో విజయవాడ'ను జయప్రదం చేయండి

సోమందేపల్లి : బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా ఈ నెల 24వ తేదీ చేపట్టనున్న 'చలో విజయవాడ' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. వ్యకాసం జిల్లా కమిటీ సభ్యులు పెద్దన్న ఆధ్వర్యంలో శనివారం మండలంలోని చిన్నబాయప్పల్లి, తుంగోడు, కూకటిమానేపల్లి, కావేటినాగేపల్లి గ్రామాల్లో పర్యటించారు. సర్వే నంబర్-28 లో సాగులో ఉన్న లబ్దిదారులతో మాట్లాడారు. సాగుదారులతో కలిసి కరపత్రం విడుదల చేశారు. పెద్దన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టులు, పరిశ్రమల ఏర్పాటు పేరుతో బలవంతపు భూసేకరణ చేస్తోందని మండిపడ్డారు. భూసేకరణలో న్యాయబద్ధంగా నష్టపరిహారం, పునరావాసం అందక సాగుదారులు, పేదలు, దళితులు, గిరిజనులు, బలహీన వర్గాల ప్రజలు నష్టపోతారన్నారు. విధిలేని పరిస్థితుల్లో వలసలే శరణ్యం అవుతాయన్నారు. కార్యక్రమంలో సాగుదారులు సురేష్, రత్నమ్మ, రామాంజనేయులు, అంజనప్ప, బాబు, భావన్న, రంగప్ప, చిన్నాఓబులేషప్ప, కిష్టప్ప, సన్నాయప్ప, గంగమ్మ, అశ్వర్థమ్మ, సుధాకర్, రాములమ్మ, భాగ్యమ్మ, లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

చిత్రావతి నదిలో ప్రవాహం పరిశీలన



చిత్రావతి నదిలో నీటి ప్రవాహాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర, పల్లె రఘునాథరెడ్డి



కలెక్టర్కు పూలబొకే ఇస్తున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

కర్నాటకలోని పరగోడు డ్యాం నుంచి చిత్రావతి నదిలోకి వస్తున్న నీటి ప్రవాహాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పరిశీలించారు. చిత్రావతి నదిలో పొంగి ప్రవహిస్తున్న నీటినిశనివారం వారు కర్నాటక నాగేపల్లి బ్రిడ్జి వద్ద పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. అలాగే పుడా పార్క్ అభివృద్ధి పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్ను ఆదేశించారు. వర్షాకాలంలో ముంపు ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మున్సిపల్ అధికారులు కూడా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం వారు ఎనుములపల్లి చెరువు మరువ పోతుండగా పరిశీలించి జల హారతి ఇచ్చారు. వారి వెంట నాయకులు బెస్త చలపతి, సామకోటి ఆదినారాయణ, ఓబులేసు, ఆవుల సుబ్రహ్మణ్యం, గంగాధర్నాయుడు, సురేష్చౌదరి, కృష్ణప్రసాద్, ఉమాపతి, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ను కలిసిన ఎమ్మెల్యే

పుట్టపర్తితో పాటు జిల్లా అభివృద్ధికి సహకారం అందించాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీమంత్రి పల్లె రఘునాథ్రెడ్డి కలెక్టర్ శ్యామ్ప్రసాద్ను కోరారు. వారు శనివారం కలెక్టరేట్లో కలెక్టర్ను మర్యాద పూర్వకంగా కలిసి పూలబొకేలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ త్వరలో జరిగే సత్యసాయి శత జయంత్యుత్సవాలను పండుగలా నిర్వహించడానికి మీ సారథ్యంలో కృషి చేయాలని కోరారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లా అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

'అనంత' కలెక్టర్ను కలిసిన 'పల్లె' కుటుంబం

కొత్తచెరువు : సాధారణ బదిలీల్లో భాగంగా ఇటీవల అనంతపురం జిల్లా నూతన కలెక్టర్గా బాధ్యతలు చేపట్టిన ఓ.ఆనంద్ను శనివారం ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, ఆమె తండ్రి, కేరళ మాజీ డీజీపీ శంకర్రెడ్డి, భర్త పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి అనంతపురం జిల్లా కలెక్టరేట్లో మర్యాద పూర్వకంగా కలిశారు. వారు ముందుగా కలెక్టర్కు పూల బొకే ఇచ్చి శాలువాతో సత్కరించారు. సిఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను దిగ్విజయంగా కొనసాగిస్తూ అనంత జిల్లా అభివృద్ధిలో మీవంతు పాత్ర పోషించాలని కలెక్టర్ను వారు కోరారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ జిల్లా తనకు కొత్త అయినప్పటికీ ఈ ప్రాంతం, ఇక్కడి ప్రజలు ఎంతో ఇష్టమన్నారు. ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానని, జిల్లా అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజల సహకారంతో చిత్తశుద్ధితో పని చేస్తానని తెలిపారు.

7న ఫ్యాప్టో ఆధ్వర్యంలో 'చలో విజయవాడ'



మహాధర్నా పోస్టర్ను ఆవిష్కరిస్తున్న ఫ్యాప్టో నాయకులు

ప్రజాశక్తి-ఓబులదేవరచెరువు

ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అక్టోబర్ 7వ తేదీ విజయవాడ కేంద్రంగా చేపట్టిన మహా ధర్నాను జయప్రదం చేయాలని ఫ్యాప్టో జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టుబడి గౌస్లాజమ్ పిలుపునిచ్చారు. ఉపాధ్యాయుల సమస్యలపై రూపొందించిన కరపత్రం, గోడ పత్రికను శనివారం మండలంలోని కొండకమర్లలో ఫ్యాప్టో నాయకులు విడుదల చేశారు. వారు మాట్లాడుతూ పిఆర్సి కమిషన్ ఏర్పాటు, మధ్యంతర భృతి 30శాతం, పెండింగ్ డిఎలు, 11 పిఆర్సి, సరెండర్ లీవులు, 2003 డీఎస్సీ ఉపాధ్యా యులకు పాత పెన్షన్ విధానం, సిపిఎస్, జిపిఎస్ విధానాలు రద్దు, ఓపిఎస్ అమలు, యాప్ల భారం తగ్గింపు, బోధనేతర పనుల నుంచి మినహాయింపు, ఏకీకృత సర్వీస్ రూల్స్, కారుణ్య నియామకాలు, జిపిఎఫ్, ఉద్యోగోన్నతులు, ఈహెచ్ఎస్, తదితర 20 రకాల డిమాండ్ల సాధన కోసం ఫ్యాప్టో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'చలో విజయవాడ' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు సోమశేఖర్నాయక్, వెంకటచలమయ్య, రామ్కుమార్, ఎన్సి.నరసింహులు, చిరంజీవి, నాగరాజు, అతావుల్లా, భార్గవ్, షరీఫ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



లోకేష్కృష్ణ నరసింహమూర్తి పార్థసారథి పరశురామ్

ప్రజాశక్తి-గుడిబండ

ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎపి స్కూల్ టీచర్స్ అసోసి యేషన్ జిల్లా అధ్యక్షుడు డి.మారుతిప్రసాద్ ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఎంపిపి పాఠశాలలో శనివారం జిల్లా కోశాధికారి ప్రదీప్ కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించగా ముఖ్య అతిథిగా మారుతిప్రసాద్ హాజరై మాట్లాడారు. 12వ పిఆర్సి కమిషన్ను నియమించి, 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలన్నారు. 11వ పిఆర్సి బకాయిలు చెల్లించాలని, పెండింగ్ సరెండర్ లీవ్ ఎన్క్యాష్ మెంట్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. అధ్యక్షులుగా లోకేష్కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా నరసింహమూర్తి, సహాధ్యక్షులుగా పార్థసారథి, కోశాధికారిగా పరశురామ్, కార్యదర్శులుగా కృష్ణచైతన్య, జగదీష్, భానుచంద్ర, కవిత, జిల్లా కౌన్సిలర్గా ప్రదీప్కుమార్, నాగరాజును ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఫౌండేషన్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన మార్కెట్ యార్డ్ ఛైర్మన్



ఎస్పీకి పూలమొక్క అందజేస్తున్న పూల శివప్రసాద్

ప్రజాశక్తి-కొత్తచెరువు

సాధారణ బదిలీల్లో భాగంగా ఇటీవల జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన సతీష్ కుమార్ను శనివారం జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్రెడ్డి, పుట్టపర్తి మార్కెట్ యార్డ్ ఛైర్మన్ పూల శివప్రసాద్ పుట్టపర్తిలోని ఎస్పీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. వారు ఎస్పీకి పూల మొక్క ఇచ్చి శాలువాతో సత్కరించారు. ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని, బెట్టింగ్, గంజాయి, తది తర అసాంఘిక కార్యకలాపాలతో పాటు ముఠాల ఆగడాలను అరికట్టాలని వారు ఎస్పీని కోరారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న భగవాన్ సత్యసాయి బాబా శత జయంత్యుత్సవాల ఏర్పాట్లు, శాంతి భద్రతల విషయంలో ఎలాంటి లోటు లేకుండా చూడాలన్నారు. వారి వెంట జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్, పూల వెంకటేష్, ముత్యాల కరుణాకర్ ఉన్నారు.

'భూమాత' ఫౌండేషన్ లోగో ఆవిష్కరణ

ప్రజాశక్తి-లేపాక్షి

స్థానిక అంబేద్కర్ గురుకుల పాఠశాలలో శనివారం భూమాత ప్లానెట్ కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొక్కటు నాటే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన తహశీల్దార్ సౌజన్యలక్ష్మి ఫౌండేషన్ అధికారిక ఆవిష్కరణ బ్యానర్, లోగోలను ఆవిష్కరించారు. అలాగే మొక్కలు నాటారు. బయోడిగ్రేడబుల్ కవర్ల వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పర్యావరణ హిత కవర్ల నమూనాలను ప్రదర్శించారు. ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ భూమాత ప్లానెట్ కేర్ ఫౌండేషన్ ద్వారా రాబోయే రోజుల్లో మొక్కలు నాటడం, ఆరోగ్య శిబిరాలు, ప్లాస్టిక్ రహిత అవగాహన, గ్రామాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామ న్నారు. ప్రిన్సిపల్ మధుసూదన్, వైస్ ప్రిన్సిపల్ మంజునాథ్ను సన్మానిం చారు. కార్యక్రమంలో గురుప్రతాప్గాంధీ, సింధూజ, మానేంపల్లి ఆదిమూర్తి, మంజుల మూర్తి, విఆర్ఒ అంకిత, విద్యార్థుల పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న భూమాతఫౌండేషన్ ట్రస్టు సభ్యులు

రోడ్లపైకి మురుగు వదిలితే చర్యలు : ఎంపిడిఒ

ప్రజాశక్తి-తలుపుల

ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని, రోడ్లపైకి మురుగు నీటిని వదిలితే చర్యలు తప్పవని ఎంపిడిఒ పోలప్ప హెచ్చరించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో శనివారం ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఎంపిడిఒ మాట్లాడుతూ స్థానిక కుమ్మరపేట నుంచి పోలీస్ స్టేషన్ రహదారిలో ఇళ్ల యజమానులు, దుకాణదారులు, హోటల్ నిర్వాహకులు వాడిన వృథా నీటిని రోడ్లపైకి వదులుతున్నారని, దీంతో పాదచారులు, వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నార న్నారు. ఇకపై రోడ్డుపైకి నీరు వదిలితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తహశీల్దార్ రెడ్డి శేఖర్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. రోడ్లపై నీరు వదిలితే ఎవరైనా ఫిర్యాదు చేయవచ్చని ప్రజలకు సూచించారు. పంచాయతీ కార్యదర్శి రవణప్ప నాయుడు మాట్లాడుతూ కొందరు దుస్తులు ఉతికిన నీటిని రోడ్డుపై వేస్తున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఎఎస్ఐ గురప్ప మాట్లాడుతూ హోటళ్లలో పరిశుభ్రత పాటించాలని, వ్యర్థాలను గ్రామానికి దూరంగా వేయాలన్నారు.



సమావేశంలో హెచ్చరికలు జారీ చేస్తున్న అధికారులు



ఈ-పంట నమోదును పరిశీలిస్తున్న జెసి

ఈ-పంట నమోదు పరిశీలన

నల్లమాడ : మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో ఉన్న సంధ్య ఫర్టిలైజర్స్ షాపు, గోడౌన్ను శనివారం జాయింట్ కలెక్టర్ అభిషేక్కుమార్ సందర్శించి స్టాక్ను పరిశీలించారు. అలాగే ఈ-పంట నమోదు ప్రక్రియ వివరాలు తెలుసుకున్నారు. నెలాఖరులోపు ఈ-పంట నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. జెసి వెంట ఏవో అబ్దుల్ హక్, తహశీల్దార్ రంగనాయకులు, విఎఎ షాన వాజ్, విఆర్ఒ సోమశేఖర్, ఎంపిఇఒలు ఉన్నారు.

ఎరువుల దుకాణాలు తనిఖీ

ముదిగుబ్బ : స్థానిక ఎరువుల దుకాణాలను శనివారం తహశీల్దార్ నారాయణస్వామి, ఏవో రవీంద్ర, పోలీసులు సందర్శించి యూరియా, ఎరువులు, మందుల పంపిణీని పరిశీలించారు. రిజిస్టర్లు, బిల్ బుక్కులు సక్రమంగా నిర్వహించని డీలర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తహశీల్దార్ నారాయణస్వామి మాట్లాడుతూ యూరియా పంపిణీలో ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా పారదర్శంగా పంపిణీ చేయాలని డీలర్లను ఆదేశించారు. రైతులకు రెండు బస్తాల వరకూ యూరియా పంపిణీ చేయాలని సూచిం చారు. వారి వెంట కానిస్టేబుల్ శ్రీనివాసులు, ఎంపిఇఒ నాగరాజు ఉన్నారు.

ఎస్ఎంసి ఛైర్మన్గా బాబ్జాన్

గాండ్లపెంట : స్థానిక జడ్పీ హైస్కూల్లో శనివారం నిర్వహించిన సమావేశంలో ఎస్ఎంసి(స్కూల్ మేనేజింగ్ కమిటీ) ఛైర్మన్గా పి.బాబ్జాన్ను ఎన్నుకున్నట్లు హెచ్ఎం టి.ప్రసాద్ తెలిపారు. హెచ్ఎం మాట్లా డుతూ గతంలో ఉన్న ఎస్ఎంసి ఛైర్మన్ రెడ్డినాయక్ అనివార్య కారణాల వల్ల పదవికి రాజీనామా చేశార న్నారు. దీంతో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కలిసి నూతనంగా పి.బాబ్జాన్ను ఎన్ను కున్నట్లు తెలిపారు. నూతన ఛైర్మన్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం ఎప్పటికప్పుడు విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహిస్తామన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని, ఉపాధ్యాయులు విలువలతో కూడిన నాణ్యమైన విద్యనందించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పామిడి ముంతాజ్ అలీ, చిన్నప్పయ్య, తాహెర్అలీ, రత్నం, శ్రీనాథ్రెడ్డి, హరి, తదితరులు పాల్గొన్నారు.

నేడు కంటి వైద్య శిబిరం

ఓబులదేవరచెరువు : పుట్టపర్తి సిటీ ఐ కేర్ సెంటర్ ఆసుపత్రి వైద్యుల పర్యవేక్షణలో ఆదివారం మండలంలోని కొండకమర్ల గ్రామ జడ్పీ హైస్కూల్లో ప్రాంగణంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్ ఈడిగడ్డ ఆంజనేయులు తెలిపారు. ఒడిసిలో శనివారం ఆయన మాట్లాడుతూ ఆ శిబిరంలో అనుభవజ్ఞులైన సిటీ ఐ కేర్ సెంటర్ కంటి వైద్య నిపుణులు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు.

'గురజాడ' జీవితం స్ఫూర్తిదాయకం

జయంతి సభలో ఎస్ఎఫ్ఐ, జెవివి, యుటిఎఫ్ నాయకులు



గురజాడ జయంతి సభలో మాట్లాడుతున్న సిఐ రెడ్డప్ప

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

ప్రముఖ కవి, అభ్యుదయవాది, సంఘ సంస్కర్త గురజాడ అప్పారావు జీవితం స్ఫూర్తిదాయకం అని ఎస్ఎఫ్ఐ, జెవివి, యుటిఎఫ్ నాయకులు పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీవివేకానంద డిగ్రీ కళాశాలలో శనివారం గురజాడ జయంతి సభ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా టూ టౌన్ సిఐ రెడ్డప్ప, జెవివి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఆదిశేష, విశ్రాంత లెక్చరర్ కృష్ణయ్య, కళాశాల ప్రిన్సిపల్ హర్ష, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నామాల నాగార్జున హాజరయ్యారు. వారు ముందుగా గురజాడ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ గురజాడ సాహి త్యం జాతి, సమాజసేవ, సత్యం, న్యాయం, మానవ త్వం, వంటి విలువలను ప్రతిబింబిస్తుందన్నారు. గురజాడను స్మరించుకో వడం మనందరి కర్తవ్యం అన్నారు. కార్యక్రమంలో కళాశాల ఏవో రమేష్, ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష, కార్య దర్శులు అమన్, శ్రీనాథ్, బాలాజీ, అఖిల్, ఇమ్మాన్యుయల్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్డిటి ఎఫ్సిఆర్ఎ రెన్యువల్పై అసెంబ్లీలో తీర్మానం చేయాలి



కమిషనర్కు వినతి ఇస్తున్న వేదిక సభ్యులు

ప్రజాశక్తి-పెనుకొండ

ఉమ్మడి అనంతపురం జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు ఆర్డిటి ఎఫ్సిఆర్ఎ రెన్యువల్ అంశాన్ని సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్క రించేందుకు అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడాలని బహుజన చైతన్య వేదిక అధ్యక్షులు శివరామకృష్ణ తెలిపారు. వేదిక ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో సేవ్ ఆర్డిటి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక అంబేద్కర్ సర్కిల్ నుంచి ప్రారంభించిన నిరసన ర్యాలీ ప్రధాన సర్కిళ్ల మీదుగా ఆర్డీవో కార్యాలయం చేరకుని అక్కడ ఆర్డీవో ఆనంద్కుమార్కు వినతి పత్రం అందజేశారు. శివరామకష్ణ మాట్లాడుతూ ఆర్డిటికి ఎఫ్సిఆర్ఎను రెన్యువల్ చేయకపోతే ఉమ్మడి అనంతపురం జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపిలు గ్రామాల్లో తిరగలేని పరిస్థితి ఎదురవుతుందని హెచ్చరిం చారు. కార్యక్రమంలో వేదిక ప్రధాన కార్యదర్శి రవి, గౌరవ సలహాదారులు బాబుప్రసాద్, రామాంజప్ప, ఆంద్రూస్, కుళ్లాయప్ప, నాగరాజు, నాగార్జున, ఆనంద్, ఎమ్మార్పీఎస్ రామాంజనే యులు, ఎంఎస్.మూర్తి, కోశాధికారి రామాంజనేయులు, ఈశ్వర్, హనుమంతు, కౌన్సిలర్లు తయూబ్, సద్దాం, శేషాద్రి, నరసింహులు, కొల్లప్ప, మూర్తి, మారుతి, తదితరులు పాల్గొన్నారు.

అనాథ చిన్నారులకు ఆర్థిక సాయం



చిన్నారులకు నగదు అందజేస్తున్న దాత

ప్రజాశక్తి-చిలమత్తూరు

మండలంలో తల్లి మరణంతో అనాథలైన చిన్నారుల దుస్థితి తెలుసుకున్న అనంతపురం జిల్లా వడ్డెర సంఘం నాయకులు, గ్లోబల్ స్కూల్ డైరెక్టర్ బివి.చంద్రతో పాటు పలువురు మానవత్వం చాటుకున్నారు. వడ్డే వెంకట్ రూ. 5వేలు, బివి.చంద్ర రూ. 10వేలు, పరిటాల వెంకటేష్ రూ. 5వేలు, బిసి పద్మక్క రూ. 5వేలు మొత్తం రూ. 25,000 అందజేశారు. బివి.చంద్ర అతని స్నేహితుడు సహకారంతో రూ. 50వేలు అందించారు. ఈ మొత్తాన్ని బాధిత కుటుంబానికి స్వయంగా అందజేశారు. అలాగే తల్లి కోల్పోయిన చిన్నారులను చూసి ఎమ్మెల్యే పిఎ వీరయ్య కంటతడి పెట్టారు. ఆయన తన నెల జీతంలో రూ. 10 వేలు సాయం ప్రకటించారు. అలాగే చిన్నారుల విద్య, సంరక్షణ, వసతి విషయాలు తెలుసుకుని ఎమ్మెల్యే బాలయ్య దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. చిన్నారులను రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీదేవి, కన్వీనర్ శ్రీనివాసులు, సతీష్ పరామర్శించారు.

గుండెపోటుతో చేనేత కార్మికుడు మృతి

ప్రజాశక్తి-చిలమత్తూరు

మండలంలోని తుమ్మలకుంట సమీపంలో చేనేత కార్మికుడు గుండెపోటుతో మృతి చెందిన విషాద ఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్ఐ మునీర్ అహ్మద్ తెలిపిన వివరాలు.. సుధాకర్రెడ్డి, సుజాత దంపతులు ఓ స్వచ్ఛంధ సంస్థలో చేనేత మగ్గం పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. రోజూ మాదిరిగానే పనికి వెళ్లిన సుధాకర్రెడ్డి తిరిగి వస్తూ మార్గమధ్యలో గుండెపోటుతో అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందాడు. రాత్రంతా ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఎదురుచూశారు. ఉదయం సుజాత మగ్గానికి వెళ్తూ భర్త మృతదేహాన్ని చూసి బోరున విలపించింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఆర్డీటీ సేవలు కొనసాగేనా.?



ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఆర్డీటీ సేవలు రాబోయే రోజుల్లో ఏమవుతాయోనన్న ఆందోళన సర్వత్రా నెలకొంది. గత కొన్ని నెలులుగా దీనిపై చర్చ నడుస్తూనే ఉంది. ఎఫ్సిఆర్ఎ పునరుద్ధరణ కాకపోతే భవిష్యత్ ఏమవుతుందోనన్న గుబులు అందరిలోనూ నెలకొంది. దేశంలోనే అత్యంత వెనుకబడిన ప్రాంతంగా అనంతపురం జిల్లా ఉంది. రాజస్థాన్లో జైసల్మీర్ తరువాత అతి తక్కువ వర్షపాతం పడే ప్రాంతంగా ఉంది. ఈ ప్రాంతంలో వెనుకబాటు, పేదరికం ఎక్కువగా ఉంది. దీంతో ఉపాధి కోసం కర్నాటక, కేరళ, మహారాష్ట్ర ఇలా అనేక ప్రాంతాలకు వేల సంఖ్యలో కుటుంబాలు ఏటా వలసలు పోతుంటాయి. పంటల సీజన్ అయిపోతూనే వలస పక్షులు వెళ్లినట్లు ఇతర ప్రాంతాలాకు వెలుతుంటారు. పేదరికం మూలనా సరైన పౌష్టికాహారం లేక ఆరోగ్య సమస్యలు, విద్య సరైనది లేక ఇబ్బందులు పడుతున్నారు. ఇటువంటి తరుణంలోనే నాలుగు దశాబ్దాల క్రితం ఈ ప్రాంతానికి ఆర్డీటీ సంస్థ వచ్చింది. తొలినాళ్లలో ఈ సంస్థ వద్దని కొంత వ్యతిరేకత వ్యక్తమైంది. అందరిలోనూ నమ్మకాన్ని కల్పించి ప్రజల్లోనూ జిల్లాలోనూ ఒక భాగమైంది. విద్యా, వైద్యం, అక్షరాస్యతే కాకుండా ఆర్థిక స్వావలంబన కోసం కూడా కృషి చేస్తూ వచ్చింది. దీంతో ఇప్పుడు ఆర్డీటీ సంస్థ జిల్లావాసుల జీవితాల్లో ఒక భాగంగా ఉంటూ వచ్చింది. ఇటువంటి సంస్థకు విదేశీ నిధులు వచ్చే విషయంలో కేంద్ర ప్రభుత్వం అడ్డంకులు వేస్తూ వచ్చింది. లెక్కల్లో తేడాలున్నాయంటూ చూపించి నిధుల రాకుండా బ్రేకులు వేయడంతో మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోంది. ఇదే తరుణంలో జిల్లావాసుల్లో ఈ సంస్థ లేకుంటే ఏమవుతుందోనన్న ఆందోళన మొదలైంది. గత సోమవారం ఆర్డీటీ పరిరక్షణ కోరుతూ జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున ప్రజలు తరలొచ్చారు. అనంతపురం ఆర్ట్స్ కళాశాల నుంచి టవర్క్లాక్ మీదుగా సప్తగిరి సర్కిల్ నుంచి కలెక్టరేట్ వరకు వేలాది మంది తరలొచ్చి కలెక్టరేట్ను ముట్టడించారు. జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం లోనూ ఈ అంశం చర్చకు వచ్చింది. వారం రోజుల్లోపు సమస్యలు తొలగిపోతాయని ఎంపీ అంబికా లక్ష్మినారాయణ చెప్పారు. అయితే అది వాస్తవమైతే బాగుండునని జిల్లావాసులు ఆకాంక్షిస్తున్నారు. అసలు ఆర్డీటీకి అనుమతులు వస్తాయా లేదా అన్న సందేహాలు మాత్రం ఇప్పటికీ జిల్లావాసుల్లో తొలగిపోలేదు. కేంద్ర ప్రభుత్వం మతకోణంలోకి చూసి ఈ సంస్థపై వేటుకు సిద్ధమైందన్న ఆరోపణలు న్నాయి. అయితే కూటమి నేతలు మాత్రం అటువంటిదేమి లేదు. కొత్త ఎఫ్సిఆర్ ద్వారా అనుమతులివ్వడం జరుగుతుందని చెబుతున్నారు. ఇవ్వకపోతే జిల్లాకు పెద్ద నష్టమే జరిగే అవకాశముండనుంది. ప్రతిపక్ష వైసిపి మాత్రం దీనిపై ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

పిపిపి మోడల్లో మెడికల్ కళాశాల మార్చడంపై సర్వత్రా చర్చ నడుస్తోంది. పెనుకొండలో మొదలైన పెనుకొండ కళాశాల నిర్మాణం ఆరంభమే అవలేదని అధికారపార్టీ నేతలు చెబుతుండగా, ఆరంభమై చాలా వరకు పనులు జరిగాయని వైసిపి నాయకులు చెబుతున్నారు. ఈ రెండు పార్టీల నాయకులు క్షేత్రస్థాయి పర్యటనలు జరిపి చూపించే ప్రయత్నం చేస్తున్నారు. సిపిఎం, సిపిఐ నాయకులు మాత్రం పిపిపి విధానం వద్దని చెబుతున్నాయి. ప్రభుత్వరంగంలోనే వైద్యం ఉండాలని డిమాండ్ చేస్తున్నారు.

'రూపారాజా'లో దసరా ఉత్సవాలు

ధర్మవరం రూరల్ : మండలంలోని నాగలూరు వద్ద ఉన్న రూపారాజా పిసిఎంఆర్ పాఠశాలలో శనివారం ముందస్తు దసరా ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు దుర్గాదేవి, మహిషాసురుడు, శ్రీరాముడు, సీత, రావణా సురుడు వేషధారణలో అలరించారు. వారు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పాఠశాల ఛైర్మన్ హర్షవర్ధన్ మాట్లాడుతూ భారతదేశం అనేక సంస్కృతులు, సంప్రదాయాలు కలగలిపిన భూమి అన్నారు. దేశంలో హిందువులు జరుపుకొనే అతి పెద్ద పండుగల్లో దసరాకు ఎంతో విశిష్టత ఉందన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దసరా పండుగ అన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ రూపా రాజా కృష్ణ, జగదీష్, కరస్పాండెంట్ నాగమోహన్రెడ్డి, ప్రిన్సిపల్ నరేష్కుమార్రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

పెడపల్లిలో వైద్యశిబిరం

పుట్టపర్తి రూరల్ : మండలంలోని పెడపల్లి గ్రామంలో పుట్టపర్తి పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ జి.మునిచంద్రిక ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. మహిళలకు అన్ని రకాల వైద్య సేవలు అందించారు. వ్యాధి నిరోధక టీకాలు వేశారు. శిబిరంలో సిహెచ్ఓ శివరామ్, సూపర్ వైజర్ చంద్రకళ, వెంకటరమణ, వైద్య సిబ్బంది, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్తో గొర్రెలు మృతి

గాండ్లపెంట : మండలంలోని వంకలోపల్లిలో శనివారం పశువుల కాపరి శివప్పకు చెందిన రెండు గొర్రెలు విద్యుత్ షాక్తో మృతి చెందాయి. శివప్ప ఇంటి వద్ద ఉన్న విద్యుత్ స్తంభానికి ఉన్నఫళంగా సరఫరా రావడంతో రెండు గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. మరో రెండు గొర్రెల పరిస్థితి విషయంగా ఉన్నట్లు శివప్ప వాపోయాడు.

భార్యపై కత్తితో దాడి

నల్లచెరువు : భార్యపై భర్త కత్తితో దాడి చేసిన సంఘటన శనివారం నల్లచెరువులో చోటుచేసుకుంది. వివరాలు.. స్థానిక శ్రీఎల్లమ్మ ఆలయ వీధిలో బాలామణి, నారాయణస్వామి దంపతులు నివాసం ఉంటున్నారు. వారికి ఓ కుమారుడు రాఘవ ఉన్నారు. బాలామణి ఇంట్లో ఉండగా భర్త నారాయణస్వామి కత్తితో దాడి చేశాడు. దీంతో ఆమె తీవ్రంగా గాయపడగా కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలిసిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో, కదిరి
O.S.No. 63/2025

Between:
ఉల్లితుల నవీన్, S/o వెంకటరమణ
ఉల్లితుల సాయి, S/o వెంకటరమణ
ఉల్లితుల రమణమ్మ, W/o వెంకటరమణ ...**వాదులు**

మరియు

తాడిపత్రి అనసూయమ్మ W/o రమణప్ప, బెస్తవీధీ, కుటాగుళ్ళ (Village&Post) కదిరి మండలం, శ్రీ సత్యసాయి జిల్లా. ...**ప్రతివాది**

పై దావాలో Plaintiffs వాది అయిన O.S.No. 63/2025గా పై కోర్టు నందు దావా దాఖలు చేసినారు. పై దావాలో మీ హాజరు నిమిత్తము 09-10-2025వ తేదికి వాయిదా వేసినారు. సదరు దావాలో మీరు ఉదయం 10:30 గం॥లకు పై కోర్టువారి ఎదుట హాజరు కావలసినదిగా ఆదేశించడం అయినది. అట్లు హాజరు కాని యెడల పై దావాను మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా తేది:09/10/2025
స్థలం:కదిరి

B. రామస్వామి,ఎం.ఎ.బి.యల్,
అడ్వకేట్, కదిరి

THE COURT OF THE JUNIOR CIVIL JUDGE MADAKASIRA
O.S. No. 180/2024

Between:
1) RangaRaju and another ...**Plaintiff**

AND

1)Executive Engineer R&B N.H.Division, Ananthapur and 4 others ...**Defendants**

Notice to the Defendant No:2

పై దావాను వాదులు మీ పైన మడకశిర జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు సివిల్ కేసు వేసినారు. పై దావా నందు మీరు అనగా 2వ ప్రతివాది అయిన The Managing Director, SRC Constructions, Ananthapur వారు ఈ నోటీసు కోర్టువారు పేపరు పబ్లికేషన్కు అర్డర్ వేసినారు. కావున 2వ ప్రతివాది అయిన మీరు 23-09-2025 మడకశిర జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు హాజరు అయిన మీరు కాని మా లాయర్ హాజరు అయి వాదనలు వినవించుకొనవలెను.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

ఇట్లు
కె.త్రిలోక్,బి.ఎ., యల్.యల్.బి,
న్యాయవాది, మడకశిర
అనంతపురం జిల్లా

ఇఎస్.వెంకటేష్‌పై దాడి దుర్గార్గం

నిందితులను కఠినంగా శిక్షించాలి - జిల్లా వ్యాప్తంగా నిరసనలు



హిందూపురంలో వినతిపత్రం అందిస్తున్న సిఐటియు నాయకులు



ధర్మవరంలో వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-హిందూపురం

బుక్కపట్నం వెలుగు కార్యాలయంలో అవినీతి, అక్రమాలను ప్రశ్నించిన సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఎస్.వెంకటేష్‌పై దాడి చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులను నమోదు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు జెడ్‌పి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. దాడికి నిరసనగా శనివారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేసి, డిప్యూటీ తహశీల్దార్ మైనుద్దీన్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుక్కపట్నం శ్రీ సంతోషి డ్వాక్రా మహిళలకు సంబంధించి రూ.8 లక్షల అవినీతి జరిగిందన్నారు. డ్వాక్రా సంఘానికి సంబంధించి ఒక మహిళ లీడర్‌గా ఉండి సంఘానికి సంబంధించిన పొదుపు డబ్బులు పక్కదారి పట్టించారన్నారు. ఈ విషయాన్ని కొంతమంది మహిళలు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఎస్.వెంకటేష్ దృష్టికి తీసుకెళ్లారన్నారు. దీనిపై ఆయన స్పందిస్తూ వెలుగు కార్యాలయానికి వెళ్లారన్నారు. జరిగిన విషయం తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్న సమయంలో బుక్ కీపర్ నాగరాజు, సిసి రవీంద్ర దౌర్జన్యంతో వెంకటేష్‌పై దాడి చేశారన్నారు. ఒక దశలో హత్యాయత్నానికి పాల్పడ్డారన్నారు. ఉన్నతాధికారులు దీనిపై స్పందించి దాడికి పాల్పడిన సిసి రవీంద్ర, బుక్ కీపర్ నాగరాజులపై హత్యాయత్నం కేసు నమోదు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుని, వారిని విధుల నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పట్టణ సిఐటియు కన్వీనర్ విఆర్.రాము, కో కన్వీనర్ రామకృష్ణ, ఆటో యూనియన్ అధ్యక్షులు బాబు రెడ్డి, కొట్నూరు సంజీవరాయుడు, నాయకులు సూరి, గురు ప్రసాద్, కొట్నూర్ బాబా, హరీష్, ఆది, సంజీవ, గోపాల్, కుమార్, మూర్తి, వలీ, జబీ, మునీర్, హనుమంతు, మణే సముద్రం హరి, గంగాధర, రామాంజి, గోపాల్, సుబ్రహ్మణ్యం, లక్ష్మణ్, మూర్తి, అంజి, నౌషాద్, గోవిందప్ప, కొట్నూరు శీను తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

ఇటీవల బుక్కపట్నం వెలుగు కార్యాలయం వద్ద సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఎస్. వెంకటేష్‌పై దాడికి పాల్పడిన ప్రతి ఒక్కరిపై కేసులు నమోదు చేయాలని, కఠినంగా శిక్షించాలని సిపిఎం జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ధర్మవరం సిపిఎం ఆధ్వర్యంలో డిప్యూటీ తహశీల్దార్ ఈశ్వరయ్యకు వినతి పత్రం అందజేశారు. సిపిఎం జిల్లా నాయకులు జంగాలపల్లి పెద్దన్న, ఎస్‌హెచ్.బాషా మాట్లాడుతూ ఈఎస్ వెంకటేష్‌పై దాడిని తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు టి.అయూబ్‌ఖాన్, ఆదినారాయణ, ఎస్.హైదర్‌వలి, చేనేత కార్మిక సంఘం నాయకులు వి.వెంకటస్వామి, ఖాదర్‌బాషా, తదితరులు పాల్గొన్నారు. కదిరిలో సిపిఎం పట్టణ కార్యదర్శి జగన్మోహన్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. చిలమత్తూరులో సిపిఎం మండల కార్యదర్శి బి.వెంకటేష్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. డిప్యూటీ తహశీల్దార్ జగన్నాథ్‌కు వినతిపత్రం సమర్పించారు. గోరంట్లలో వ్యకాసం జిల్లా కమిటీ సభ్యురాలు స్వర్ణలత ఆధ్వర్యంలో తహశీల్దార్ మారుతికి వినతి పత్రం అందజేశారు. నల్లచెరువులో సిఐటియు నాయకులు రామకృష్ణ, నాగిరెడ్డి, రైతు సంఘం నాయకులు శ్రీరాములు, వెంకటస్వామి మాట్లాడుతూ దాడికి పాల్పడిన వారిని తక్షణమే విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. కొత్తచెరువులో సమగ్ర శిక్ష అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ఓపి.రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్న ఈఎస్.వెంకటేష్‌పై దాడిని తీవ్రంగా ఖండించారు. కార్మికులు, ఉద్యోగుల పక్షాన పోరాడే నాయకులపై దాడులకు పాల్పడడం సబబు కాదన్నారు. పెనుకొండలో సివిల్ సప్లై హమాలీ యూనియన్ జిల్లా కార్యదర్శి నాగరాజు, సిఐటియు మండల కార్యదర్శి బాబావలి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. నల్లమాడలో సిపిఎం నాయకులు గోవింద్, మల్లికార్జున, రామయ్య, గంగులప్ప ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.



అశోక్‌కు సన్మానం...

ఉత్తమ గురువులకు సన్మానం

ప్రజాశక్తి-గోరంట్ల

మండలంలోని పాలసముద్రం గ్రామ మోడల్ స్కూల్ హెచ్‌ఎం నీలం అశోక్ టీచర్స్ డే రోజున జిల్లా ఉన్నతాధికారుల నుంచి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. దీంతో శనివారం పాలసముద్రం మోడల్ స్కూల్‌లో నీలం అశోక్‌ను టిడిపి నాయకులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షులు చంద్ర, నాయకులు మనోహర్, జయచంద్రరెడ్డి, హరీష్‌రెడ్డి, మూర్తి, గంగాధర్, ఇషాద్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఓబుళదేవరచెరువు : జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కట్టుబడి గౌస్ లాజమ్‌ను మండలంలోని కొండకమర్ల ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కృష్ణా నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. హెచ్‌ఎం మాట్లాడుతూ మా కాంప్లెక్స్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయుడికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రాయడం సంతోషకరమన్నారు. కొండకమర్ల ఉన్నత పాఠశాలలో చదువుకొని ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడం మాకు గర్వకారణం అన్నారు. ఆయనను కొండకమర్ల పాఠశాల-1998 బ్యాచ్ విద్యార్థులు కూడా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరికృష్ణ, సోమశేఖర్ నాయక్, వెంకట చలమయ్య, భాస్కర్‌రెడ్డి, రామ్‌కుమార్, పూర్వ విద్యార్థులు షబ్బీర్‌అహ్మద్, కుళ్లాయిరెడ్డి, వెంకటేష్, హబీబుల్లా, రవి, తదితరులు పాల్గొన్నారు.



గౌస్‌లాజంకు సన్మానం..

మడకశిర రూరల్ : మండలంలోని బుల్లసముద్రం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విశ్వనాథ్, ప్రసాద్, నరసింహ మూర్తి, రమేష్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్నారు. వారిని బుల్ల సముద్రం స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. పలువురు వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు హనుమంతరాయప్ప, రంగయ్య, శ్రీలత, బాషా, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



బుల్లసముద్రంలో సన్మానం..

గుడిబండలో కెనరా బ్యాంక్ శాఖ ప్రారంభం

ప్రజాశక్తి-గుడిబండ

గుడిబండలో ఏర్పాటు చేసిన కెనరా బ్యాంకు శాఖను శనివారం ప్రారంభించారు. అతిథులుగా తిరుపతి సర్కిల్ జనరల్ మేనేజర్ పాండురంగ మితం త్యాయ, అనంతపురం బ్రాంచ్ రీజినల్ మేనేజర్ శ్రీనివాసులు హాజరయ్యారు. జనరల్ మేనేజర్ మాట్లాడుతూ కెనరా బ్యాంక్ వినియోగదారులు, మహిళా సంఘాల సభ్యులు బ్యాంకులో రుణాలు తీసుకొని ఆ రుణాలను కంతుల వారీగా సక్రమంగా చెల్లించి బ్యాంకు పురోభివృద్ధికి దోహదపడాలన్నారు. బ్యాంకు ద్వారా ఖాతాదారులకు అన్ని రకాల మెరుగైన సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలియజేశారు. అనంతరం మహిళా సంఘం సభ్యులు మేనేజర్లు, గుడిబండ శాఖ సీనియర్ మేనేజర్ మల్లయ్యను సత్కరించారు. కార్యక్రమంలో కెనరా బ్యాంక్ యజ మాని దుర్గేష్, సాగునీటి సంఘం అధ్యక్షులు నిరంజన్, కెనరా బ్యాంక్ వినియోగదారులు, మహిళా సంఘం సభ్యులు, బ్యాంక్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



కెనరా బ్యాంకు మేనేజర్‌కు పూలతో స్వాగతం..

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వీకరించాలని, అందులో భాగంగా విరివిగా మొక్కలు నాటాలని జూనియర్ సివిల్ జడ్జి ముజీబ్ పసపల సయ్యద్ పిలుపునిచ్చారు. మండల న్యాయ సేవాధికార సంస్థ(ఎంఎల్ఎస్‌సి) ఆధ్వర్యంలో శనివారం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో వన మహోత్సవం నిర్వహించారు. జడ్జి ముజీబ్ మొక్కలు నాటి పర్యావరణ ప్రాముఖ్యతను వివరించా రు. ప్రధానంగా పచ్చదనంతో ప్రకృతి శోభ ప్రతిబింబిస్తుంద న్నారు. వాతావరణం సమతుల్యతను పరిరక్షించడం కోసం విరివిగా మొక్కలు నాటి పరిరక్షించాలన్నారు. తద్వారా విస్తారంగా వర్షాలు కురిసి ప్రజలు సుభిక్షంగా జీవించడానికి దోహదం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ సువర్ణ, తహశీల్దార్ కళ్యాణచక్రవర్తి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కత్తి గంగిరెడ్డి, న్యాయవాదులు అతావుర్ రహమాన్, లెక్కల యదుభూషణ్, ఇందిర, కోర్టు సూపరింటెండెంట్ బాలాజీ నాయక్, క్రిమినల్ క్లర్క్ మంజునాథ్, సివిల్ క్లర్క్ జ్యోతిభాయి, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

నాటిన ప్రతి మొక్కనూ బతికించాలి : జడ్జి

కదిరి టౌన్ : మొక్క నాటడంతో బాధ్యత తీరిపోదని, నాటిన ప్రతి మొక్కనూ బతికించినప్పుడే సార్థకత అని మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, న్యాయాధికారి ఎస్.జయలక్ష్మి సూచించారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా న్యాయాధికారి పి.లోకనాథం, ఇతర న్యాయవాదులు, కోర్టుల సిబ్బంది శనివారం కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు. జడ్జిలు మాట్లాడుతూ కోర్టుల ఆవరణలో నాటిన ప్రతి మొక్కనూ పెంచి పెద్ద చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అటవీ సంపద అంతరించిపోతున్న తరుణంలో మొక్కల పెంపకం ఆవశ్యకతను గుర్తించాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు చౌడప్ప, ఎజిపి శివప్రసాద్, కోర్టుల పర్యవేక్షకులు శివారెడ్డి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

మడకశిర రూరల్ : స్థానిక కోర్టు ఆవరణలో న్యాయమూర్తి ఆర్.అశోక్ కుమార్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు అశ్వత్తనారాయణ, సీనియర్ న్యాయవాది నాగేగౌడ్, కృష్ణప్ప, త్రిలోక్, సురేష్, రాజు, గోపీనాథ్, తదితరులు పాల్గొన్నారు.



పుట్టపర్తిలో మొక్కలు నాటుతున్న జడ్జి, ఆర్డీవో,అధికారులు

కదిరి టౌన్ : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి తద్వారా పర్యావరణాన్ని కాపాడేందుకు కృషి చేయాలని అటవీ శాఖ అధికారులు పిలుపునిచ్చారు. కదిరి అటవీక్షేత్ర సిబ్బంది ఆధ్వర్యంలో బత్రేపల్లి నగరవనంలో వివిధ జాతుల మొక్కలు నాటినట్లు అటవీ క్షేత్రాధికారి గుర్రప్ప తెలిపారు. వివిధ ప్రదేశాల్లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. అనంతరం అటవీ క్షేత్ర సిబ్బంది స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ప్రదీప్‌కుమార్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు రామచంద్రారెడ్డి, దామోదర్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు హరిప్రసాద్, భాస్కర్, వెంకటేష్, నాగరాజు, అనిల్ కుమార్, శ్రీరాములు, శ్రీనివాసులు, నరశింహమూర్తి, సుబ్రహ్మణ్యం, రాజేశ్వరి, రేణుక, మంజుల పాల్గొన్నారు.

గోరంట్ల : మొక్కలను విరివిగా నాటి పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని డిపిఒ సమత సూచించారు. పట్టణంలో బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలో ఆవరణలో కూటమి నాయకులు, అధికారులు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. మొక్కలు నాటడం వల్ల విస్తారం గా వర్షాలు కురుస్తాయన్నారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఎంపిడిఒ నరేష్‌కృష్ణ, డివైఈవో జాన్‌రెడ్డప్ప, ఎంఇఒ గోపాల్, హెచ్‌ఎం ఈశ్వర్‌ప్రసాద్, టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి, నాయకులు పాల్గొన్నారు.

పంట పొలాలను పరిశీలించిన విద్యార్థులు

ప్రజాశక్తి-రొద్దం

స్థానిక ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులు అగ్రికల్చరల్ విభాగం తరపున ఇండస్ట్రియల్ పరిశీలనకు వెళ్లినట్లు శనివారం హెచ్‌ఎం లక్ష్మినారాయణమ్మ తెలపారు. అందులో భాగంగా విద్యార్థులు వ్యవసాయంలో అవలంబిస్తున్న వివిధ నూతన విధానాలను ప్రత్యేకంగా తెలుసుకొన్నారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు వెళ్లారు.



పంట పొలాలను పరిశీలిస్తున్న విద్యార్థులు